క్లుప్తంగా

నేడు నీటి సరఫరా బంద్

వరంగల్ అర్బన్: హనుమకొండ పరిధిలోని వికాస్‌నగర్, భవాని జంక్షన్ ప్రాంతాల్లో 500 డీఐ పైపులైన్‌కు లీకేజీ మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో ఆదివారం నీటి సరఫరా ఉండదని బల్దియా ఈఈ రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అడ్వకేట్స్ కాలనీ, శ్రీనివాస్ కాలనీ, బాలసముద్రం ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

చెక్కుల పంపిణీ



వరంగల్ చౌరస్తా: వరంగల్ ఎస్‌బీఐ కార్యాలయాన్ని ఎస్‌బీఐ హైదరాబాద్ సర్కిల్ జనరల్ మేనేజర్ (నెట్ వర్క్ –2) ప్రకాశ్‌చంద్ర బరోర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్‌కు సంబంధించిన రూ.38.27 లక్షల చెక్కును ఉమామహేశ్వర్ గౌడ్ సతీమణి సంధ్యారాణికి అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు ఘనశ్యామ్, ఏజీఎం రాజేంద్ర కుమార్, ఆర్ఎం విష్ణువర్ధన్, మేనేజర్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసైతే జీవితం విచ్ఛిన్నం



ఖిలా వరంగల్: యువత మద్యానికి బానిసైతే జీవితాలు విచ్ఛినం అవుతాయని ఇన్‌స్పెక్టర్ మల్లయ్య సూచించారు. వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మిల్స్‌కాలనీ పోలీసులు, ఆల్కహాలిక్స్ – ఎనానిమస్ వరంగల్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యాన్ని దూరంగా ఉంటూ మంచి జీవితాన్ని గడపాలని సూచించారు. కార్యక్రమంలో యువకులు, ఆల్కహాలిక్స్ ఎనానిమస్ సభ్యులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఉద్యోగుల బదిలీలు ఆపాలి

న్యూశాయంపేట: గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు, కార్మికుల బదిలీలను వెంటనే ఆపాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సారంగపాణి సూచించారు. హనుమకొండ బాలసముద్రంలోని కార్యాలయంలో జిల్లా సమితి సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు, కార్మికులు దళిత సామాజిక వర్గానికి చెందిన వారని, చాలామంది సఫాయి కార్మికులకు అద్దె ఇళ్లు కూడా ఇవ్వని దుస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిని బదిలీ చేయడం వల్ల వారి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడతాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజుగౌడ్, లక్ష్మణ్, భిక్షపతి, శంకర్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలపై సదస్సు



వరంగల్ చౌరస్తా: ప్రజల మధ్య చిచ్చుపెట్టే మతోన్మాద విధానాలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు వామపక్షల ఆధ్వర్యంలో వామపక్షాల జిల్లా సదస్సును శివనగర్‌లోని సురేందర్ భవన్‌లో ఈనెల 25న నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. వరంగల్ అండర్ బ్రిడ్జి ఎంసీపీఐ (యూ) ఓంకార్ భవన్‌లో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి రంగయ్య, ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, న్యూ డెమొక్రసీ నాయకుడు రాచర్ల బాలు రాజు, సీపీఎం (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి హాజరై మాట్లాడారు. సమావేశంలో నాయకులు నర్ర ప్రతాప్, సుంచ జగదీశ్వర్, రాజు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి విరాళం



మామునూరు: వరంగల్ – ఖమ్మం రోడ్డు సత్యసాయినగర్ కాలనీలోని శ్రీపోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈమేరకు ఆలయాభివృద్ధికి రూ.60 వేలను లక్కర్స్ రాజేష్‌కుమార్, శైలజ దంపతులు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ ప్రతినిధి శ్రీనివాస్ గుప్తా, రాంబాబుకు విరాళం అందజేసిన దాతలను సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో శ్రీధర్, రవిచందర్, కారింగుల రాజు, విజయేందర్‌రెడ్డి, 21 కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్, లక్కర్స్ అద్విత, సంహిత, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

దేశాయిపేట: ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సీకేఎం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శశిధర్‌రావు సూచించారు. సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టింగ్ డైరెక్టర్ రత్నాకర్ సేకరించి అందించిన ఉసిరి, జామ, నేరేడు, పనస మొక్కలను సీకేఎం కళాశాల ఆవరణలో శనివారం నాటారు. ఈ సందర్భంగా శశిధర్‌రావు మాట్లాడుతూ మొక్కలను నాటి పరిరక్షించే బాధ్యతను కూడా స్వీకరించాలని కోరారు. చెట్ల నరికి వేయడం, అడవుల అంతరించడం వల్ల భావితరాలకు పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో లైబ్రరీయన్ అనిల్, కెప్టెన్ డాక్టర్ పి.సతీష్‌కుమార్, శ్రీనివాస్, కళాశాల విద్యార్థులు, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



దేశాయిపేట: మొక్క నాటుతున్న ప్రిన్సిపాల్



మొక్కలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రవి

ఇంటింటికి మొక్కల పంపిణీ

ఖిలా వరంగల్: రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వన మహోత్సవంలో భాగంగా వరంగల్ 40వ డివిజన్ ఉర్సు కరీమాబాద్‌లో స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి ఆధ్వర్యంలో ఇంటింటికి ఔషధ మొక్కలు, పండ్ల మొక్కలను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మరుపల్లి రవి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో అనుహ, మరుపల్లి గౌతం, జవాన్ ప్రశాంత్, ఆర్పీలు మాధవి, రాధిక, సంధ్య, రజిత, కవిత, లావణ్య, సౌజన్య, శోభ, రాజేశ్వరి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు



ప్రహారీలను కూల్చివేస్తున్న టాస్క్‌ఫోర్స్ సిబ్బంది

వరంగల్ అర్బన్: వరంగల్ హంటర్ రోడ్డు భద్రకాళి బండ్ బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధి అక్రమ ప్రహరీ, తాత్కాలిక షెడ్లను జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ సిబ్బంది తొలగించారు. హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం బల్దియా టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది పోలీసుల సహకారంతో కూల్చివేతలు చేపట్టారు. బల్దియా అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన 28 ఏసీ షెడ్లు, 78 స్థలాలకు సంబంధించిన ప్రహరీని నేలమట్టం చేసినట్లు బల్దియా సిటీ ప్లానర్ వెంకన్న తెలిపారు. ఎఫ్‌టీఎల్ పరిధి జయ నర్సింగ్ కాలేజ్ నుంచి భద్రకాళి బండ్, సంతోషిమాత కాలనీ నుంచి బొంది వాగు నాలా వరకు అక్రమ నిర్మాణాలున్నాయని పేర్కొన్నారు. టాస్క్‌ఫోర్స్ కూల్చివేతల విషయాన్ని తెలుసుకున్న భూ యజమానులు అక్కడికి చేరుకుని అడ్డుకునేందుకు యత్నించారు. దీంతో ఉద్రిక్తల మధ్య కూల్చివేతలు కొనసాగాయి.

కూల్చివేతలపై నిరసన

భద్రకాళి ఫోర్ షోర్ బండ్‌కు సమీపంలోని టాస్క్‌ఫోర్స్ కూల్చివేతలపై భూ యజమానులు హంటర్‌రోడ్డు పన్నెండు మోరీల వద్ద నిరసన వ్యక్తం చేశారు. భద్రకాళి ఫోర్ షోర్ బండ్ ఏరియా కమిటీ అధ్యక్షుడు మర్రి రవీందర్ మాట్లాడుతూ.. 1971లో మాస్టర్ ప్లాన్ ఎఫ్‌టీఎల్‌గా ప్రకటించినట్లు తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్ల పట్టాలు అందజేశారని, 1997లో అప్పటి కమిషనర్ అరవింద్‌కుమార్ భూ నిర్వాసితుల నుంచి రూ.2వేల చొప్పున వసూలు చేసి, ఫోర్ షోర్ బండ్ నిర్మించినట్లు తెలిపారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్మించి, అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. తమ కాలనీవాసులు నష్టపోకుండా ఆదుకోవాలని కోరారు

అక్రమ నిర్మాణాలను తొలగించాలి



వెంకన్నకు వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

వరంగల్: వరంగల్ భద్రకాళి చెరువులో అనుమతి లేని అక్రమ కట్టడాలను తొలగించాలని వినియోగదారుల మండలి ప్రతినిధులు సాంబరాజు, చక్రపాణి కోరారు. ఈమేరకు కార్పొరేషన్ సిటీ ప్లానర్ వెంకన్నకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రకాళి చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ కట్టడాలతో పాటు అపార్టుమెంట్లు అనేకం ఉన్నాయని, వాటికి అనుమతులు ఉన్నాయా, లేవా అనే అంశంపై అధికారులు సందిగ్ధంలో ఉన్నారని పేర్కొన్నారు. నగరంలోని చెరువులు ఆక్రమణకు గురైనట్లు లోకాయుక్తలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దేవాలయాలకు చెందిన భూములపై 22వ తేదీన లోకాయుక్తలో విచారణ ఉందని చెప్పారు. కార్యక్రమంలో మండలి ప్రతినిధులు మొగిలిచెర్ల సుదర్శన్ పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని సీతారామ చంద్రస్వామి దేవాలయంలోని పంచముఖాంజనేయ స్వామికి ఆలయ ప్రధాన పూజారి వెంకటేశ్వరచార్యుల ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు భారీగా తరలివచ్చి దర్శించుకుని పూజలు చేశారు.

డ్రెయినేజీ నిర్మించాలి

హన్మకొండ: నగరంలోని భద్రకాళి బండ్ పక్కన శాశ్వత వరద ముంపు నివారణకు డ్రెయినేజీ నిర్మించాలని వరంగల్‌లోని అభయాంజనేయ కాలనీ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈమేరకు బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి, హనుమకొండలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డికి శనివారం వేర్వేరుగా వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు పెరుకారి శ్రీధర్‌రావు కార్యదర్శి బోయినిపల్లి దేవేందర్‌రావు మాట్లాడుతూ గతంలో భద్రకాళి బండ్ నిర్మాణం చేపట్టక ముందు వర్షపునీరు, డ్రెయినేజీ నీరు కాలువల ద్వారా భద్రకాళి చెరువులో కలిసి అక్కడ నుంచి మత్తడి ద్వారా బయటకు వెళ్లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం భద్రకాళి బండ్ నిర్మించడంతో వరదనీరు వచ్చిన ప్రతిసారీ అభయాంజనేయస్వామి కాలనీలోని నిర్మించుకున్న ఇళ్లు, ప్రహరీలను అధికారులు కూల్చి వరదను మళ్లిస్తున్నారని వాపోయారు.

మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలి

ఖిలా వరంగల్: మత్స్యకారుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసి రూ.వెయ్యి కోట్ల నిధులు కేటాయించాలని హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రజనీకాంత్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. మత్స్యకారులకు చెరువులు, కుంటలపై సర్వహక్కులు కల్పించాలని కోరుతూ వరంగల్ ఫోర్ట్ రోడ్డులోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వరంగల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగరబోయిన ఉమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. తొలుత పెట్రోల్ బంక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు మత్స్యకారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయబ్ తహసీల్దార్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చొప్పరి సోమన్న, రాజ్‌కుమార్, నర్ర ప్రతాప్, బుస్స వెంకన్న, వాసుదేవ్, రాజేష్, బోళ్ల కుమారస్వామి, బొజ్జ కుమారస్వామి, సారంగపాణి, రాజు, రమేష్, మోహన్‌బాబు, బోళ్ల రాజు, లక్ష్మీనారాయణ, సాంబయ్య, భరత్, సూరయ్య, కుమారస్వామి, రాములు, కృష్ణ పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

కాజీపేట రైల్వే పెన్షనర్ల వైద్యశిబిరం




పెన్షనర్‌ను పరీక్షిస్తున్న డాక్టర్ రాజ్‌మోహన్

కాజీపేట రూరల్: కాజీపేట పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ రైల్వేస్ కార్యాలయంలో ఏ టు జెడ్ మెడికల్ షాప్, కాజీపేట బ్రాంచ్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ రైల్వేస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. న్యూరో ఫిజీషియన్ డాక్టర్ బోరగాల రాజ్‌మోహన్, ఈఎన్‌టీ డాక్టర్ ఎం.రాజేష్, వెంకటేశ్వర డయాగ్నస్టిక్స్ సిబ్బంది పాల్గొని పెన్షనర్లకు వైద్య పరీక్షలు చేశారు. శిబిరంలో పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి.కృష్ణమూర్తి, జి.సుధాకర్, నాయకులు వి.నగేష్, సత్యనారాయణ, చంద్రమోహన్, బాబురాజు, భాస్కర్, ఆర్ఎల్.ప్రసాద్, జి.కుమారస్వామి, యాకూబ్‌అలీ, జగదీష్, కె.శ్రీనివాస్‌రావు, సత్యప్రకాష్, మధుసూదన్, శ్రీనివాస్, మహబూబ్ ఖాన్, తిరుపతి, నర్సింగరావు, ఏ టు జెడ్ మెడికల్ షాప్ నిర్వాహకుడు నరసింహారావు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

మడికొండ: మడికొండలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 13 ఏళ్లుగా విధులు నిర్వర్తించిన మన్నె చంద్రయ్య ఇతర పాఠశాలకు బదిలీపై వెళ్లారు. హెచ్ఎం మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చంద్రయ్య నేర్పిన విద్యా బుద్ధులను కొనియాడారు. అనంతరం హెచ్ఎం మల్లారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని, ఎక్కడ పనిచేసినా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోమల్‌రెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ పూల్యానాయక్, స్థానికులు పెండ్లి కృష్ణమూర్తి, దువ్వ కిషన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



చంద్రయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సమర్థుడైన నాయకుడితోనే అభివృద్ధి



మాక్ పోలింగ్‌లో డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి



ఓటు వేసేందుకు క్యూలో ఉన్న విద్యార్థులు

ఖిలా వరంగల్: సమర్థుడైన నాయకుడి ఎన్నికల్లో ఎన్నుకుంటేనే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఏకశిల డిజీ స్కూల్ డైరెక్టర్ బేతి కొండల్‌రెడ్డి తెలిపారు. పీపుల్ లీడర్ ఎన్నిక కార్యక్రమంలో భాగంగా శివనగర్‌లోని ఏకశిల స్కూల్ ప్రాంగణంలో వైస్ ప్రిన్సిపాల్ లవకుమార్ ఆధ్వర్యంలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించి, సమర్థుడైన నాయకుడి ఎన్నికపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కొండల్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకుని మాట్లాడారు. ఓటు అనే ఆయుధంతో మంచి నేతను ఎన్నికోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాక్ పోలింగ్‌లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

కందులబండ గుడిసెవాసులకు ఇళ్ల పట్టాలివ్వాలి



ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేస్తున్న గుడిసెవాసులు

కాజీపేట అర్బన్: న్యూశాయంపేటలోని కందుల బండ గుడిసెవాసులకు పట్టాలిప్పించి, పక్కా ఇళ్లు నిర్మించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి హామీ ఇచ్చారు. 31వ డివిజన్‌లోని సర్వే నంబర్ 579లోని 18 గుంటల భూమిలో నివాసముంటున్న 250మంది గుడిసెవాసులను ఎమ్మెల్సీ నర్సిరెడ్డి శనివారం పరామర్శించి మాట్లాడారు. సీపీఎం కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మూడేళ్లుగా నివాసముటున్న గుడిసెవాసులను ఎమ్మార్పీఎస్ నాయకులు బెదిరిస్తూ కందుల బండ తమదేనని, దౌర్జన్యం చేస్తూ, సీపీఎం జెండా గద్దెను కూల్చివేయడం దారుణమని అన్నారు. కందుల బండ భూమిని సాధించేందుకు సీపీఎం ఆధ్వర్యంలో పోరాటాలు చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, చుక్కయ్య, భానునాయక్, నాయకులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, మల్లేషం, ఉపేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలివ్వాలని ఎమ్మెల్యేకు వినతి

హన్మకొండ చౌరస్తా: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధి న్యూశాయంపేటలోని సర్వే నంబర్ 579లోని కందుల బండను కొట్టిన కార్మికులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు కోరారు. ఈమేరకు బాలసముద్రంలోని ప్రజాభవన్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండ బస్టాండ్ వద్ద వడ్డెర కులస్తులకు ఇచ్చిన విధంగా న్యూశాయంపేట మాదిగ కార్మికులకు సైతం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మంద కుమార్, జన్ను దినేష్, సుకుమార్, చేతల శివ, జూపాక వేణు, రాజయ్య, మూర్తి, బాబు, మంద విశాల్, అరుణ్, బన్నీ, ఇనుముల ప్రవీణ్, సంధ్య, సదిరం ప్రభావతి, మంద లక్ష్మి, మంద రజిత, బండ కార్మికులు పాల్గొన్నారు.

పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి



కాశిబుగ్గ: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



ర్యాలీలో పాల్గొన్న రిజ్వానా షమీమ్, తదితరులు

కాశిబుగ్గ: రెండున్నరేళ్లు నిండిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని అంగన్‌వాడీ టీచర్లు కోరారు. 19వ డివిజన్ కాశిబుగ్గ ఎరుకలవాడ –1లోని అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మ మాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తూ ఆటపాటలతో కూడిన విద్యను బోధిస్తున్నట్లు వివరించారు. ఈక్రమంలో తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రీస్కూల్‌కు పంపించాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఎండీ.నజీమ, భవాని, స్రవంతి, వాణి, కవిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: రెండున్నరేళ్లు దాటిన పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కల్పన సూచించారు. అమ్మ మాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమలో భాగంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రీస్కూల్ విద్యను అమలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కీరిట, ఆయాలు, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

చింతల్‌లో..

న్యూశాయంపేట: నగరంలోని 36వ డివిజన్ చింతల్‌లో అమ్మ మాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి నగర డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, మహిళలు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. సమీన, శ్రీలత, సునీత, రాధిక, కోమల్ల, శ్రీమతి, దేవి, పద్మ, నిర్మల, అంజమ్మ, సువర్ణ, నాజీనీస్‌బేగం పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం..



కేయూ క్యాంపస్: యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కేయూ పాలక మండలి సభ్యుడు ప్రొఫెసర్ సురేష్‌లాల్ తెలిపారు. ఇటీవల నియమితులైన కేయూ పాలకమండలి సభ్యులు సురేష్‌లాల్, డాక్టర్ రమారెడ్డి, డాక్టర్ చిర్ర రాజును హనుమకొండలోని ఆర్ట్స్ కళాశాలలో ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్‌లాల్ మాట్లాడుతూ కళాశాలలోని సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజునాయక్, సెక్రటరీ పుల్లా సుశీల్, కేయూ టెక్నికల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ పెండ్లి అశోక్‌బాబు, ఉద్యోగ సంఘం బాధ్యులు ఇమ్మడి రవీందర్, కార్తీక్, పద్మావతి, నిజాముద్దీన్, ఎండీ.షకూర్, నర్మెట్ట ఐలయ్య, నర్సయ్య, అశోక్, అనురాధ, విజయ, అహ్మద్, సుమన్, పవన్ పాల్గొన్నారు.

వీధి బాలల వసతి గృహంలో వైద్య శిబిరం

వరంగల్: వరంగల్‌లోని డాన్‌బాస్కో వీధి బాలల వసతి గృహంలోని పిల్లలకు శ్రీగణపతి సచ్చిదానంద స్వామి ట్రస్ట్ సహకారంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అనురాగ్ హెల్పింగ్ సొసైటీ, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ చైర్మన్ డాక్టర్ అనితారెడ్డి తెలిపారు. డాక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొని వైద్య పరీక్షలు చేసి మందులను అందించారు. ఈ సందర్భంగా అనితారెడ్డి మాట్లాడుతూ అనేక ఏళ్లుగా పేద పిల్లలు, అనాథలు, దివ్యాంగులు, వృద్ధులకు రెండు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వివరించారు. డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వర్షాకాలంలో ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వసతి గృహం సిబ్బంది సంతోష్, దివ్య, శారద, పిల్లలు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

ఖిలా వరంగల్: సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ కోరారు. వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో మోటం శివకుమార్ అధ్యక్షతన మండల ముఖ్యకార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ముఖ్యఅతిథిగా శరత్ మాట్లాడుతూ వర్షకాలంలో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలతో హాస్టల్ విద్యార్థుల బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో సంతోష్, మేకల అభిరామ్, ప్రభాస్, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి

కేయూ క్యాంపస్: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న హనుమకొండలోని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీలో శనివారం నిర్వహించిన ఏబీఎస్ఎఫ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు విద్యాసంస్థల అధిక ఫీజులను నియంత్రించాలని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు మెస్‌బిల్లులను పెంచాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని కోరారు. సమావేశంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దార సురేష్, కేయూ అధ్యక్షుడు దూడపాక నరేందర్, బాధ్యులు సాయిరాజ్, వెంకటేష్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో సీపీఆర్, ఈసీజీపై వర్క్‌షాపు

హన్మకొండ కల్చరల్: వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో 'ఏ వర్క్‌షాప్ ఆన్ ఇంటర్‌ప్రిటేషన్ ఆఫ్ ఈసీజీ ఆన్ కార్డియాలాజిక్ ఎమర్జెన్సీస్' అనే అంశంపై వారంరోజుల పాటు జరగనున్న వర్క్‌షాప్ శనివారం ప్రారంభమైంది. హనుమకొండ రాంనగర్‌లోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో జరిగిన కార్యక్రమంలో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి కార్డియాలజీ విభాగం హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ మమతారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రోగుల ప్రాణాలను కాపాడడంలో సీపీఆర్, ఈసీజీలు ఏ విధంగా దోహదపడతాయో, వాటి ప్రాముఖ్యతను, ఫార్మసిస్ట్ అనుసరించాల్సి బాధ్యతలు వాగ్దేవి కళాశాల ఫార్మసీ, ఫార్మాడీ విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వయస్సుతో నిమిత్తం లేకుండా ఎవరైనా గుండె వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని, ఈక్రమంలో సీపీఆర్, ఈసీజీలపై అవగాహన అవసరమని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ఫార్మాడీ హెచ్ఓడీ డాక్టర్ బీఎస్.శరవణభవ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఫార్మకాలజీ హెచ్ఓడీ డాక్టర్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తిపై ఫిర్యాదు

మడికొండ: పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేసిన యువకుడిపై చర్య తీసుకోవాలని సదరు యువతి మడికొండ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఓ యువతి.. కాజీపేట మండలం భట్టుపల్లికి చెందిన న్యాతకాని ఉదయ్ నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వారి ప్రేమ విషయం వారి ఇళ్లల్లో తెలియడంతో గొడవలు జరిగాయి. దాంతో యువకుడు పెళ్లికి నిరాకరించడంతో న్యాయం చేయాలని బాధితురాలు ఫిర్యాదు చేసింది.

నలుగురు వ్యక్తులపై కేసు నమోదు

ఖిలా వరంగల్: ఇంటి స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లయ్య తెలిపారు. వరంగల్ 41వ డివిజన్ శంభునిపేట విశ్వనాథ కాలనీలో పడకంటి వెంకటేశ్వర్లుకు చెందిన ఇంటి స్థలాన్ని మామిడాల సుభాష్, మెరుగు ప్రభాకర్‌తో పాటు మరో ఇద్దరు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. బాధితుడు వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

అనుమతి లేని ఆస్పత్రులపై కేసు

ఖిలా వరంగల్: ప్రైమరీ ఆస్పత్రికి అనుమతి తీసుకోకుండా నడిపిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లయ్య తెలిపారు. వరంగల్ శివనగర్ ఏరియాలో ఆకారపు కర్ణాకర్, ఉట్ల శేషాచారి కలిసి సూర్య ప్రైమరీ, వైష్ణవి ప్రైమరీ ఆస్పత్రి పేరుతో వైద్య చికిత్సలు అందిస్తున్నారని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ప్రతినిధి డాక్టర్ రమేష్ ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ శనివారం తెలిపారు.

గూడ్స్ జీపు బోల్తా.. ముగ్గురికి గాయాలు

మామునూరు: వరంగల్ – నెక్కొండ రోడ్డుపై ఓ గూడ్స్ జీపు అదుపు తప్పి బోల్తా కొట్టింది. దాంతో అందులో ఉన్న ముగ్గురు ప్రయాణికులతో పాటు డ్రైవర్ స్వల్పగాయలతో క్షేమంగా బయటపడ్డారు. ఈ సంఘటన శనివారం ఉదయం ఖిలా వరంగల్ మండలం గుంటూరు పల్లి, నక్కలపల్లి గ్రామల శివారులో చోటు చేసుకుంది.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

మడికొండ: వ్యక్తి కాలుపై నుంచి బస్సు టైరు వెళ్లడంతో తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. వర్ధన్నపేట మండలం బండౌతపురం గ్రామానికి చెందిన బరిగల మల్లేషం.. మడికొండ చౌరస్తాలో హనుమకొండ వైపు వెళ్తున్న బస్సులో నుంచి మడికొండ చౌరస్తా వద్ద కిందికి దూకాడు. దాంతో బస్సు వెనుక టైరు అతని కాలుపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

రైతు రుణమాఫీ పత్రాల అందజేత



మడికొండ: మొదటి విడతలో రూ.లక్షలోపు రుణమాఫీ అయిన రైతులకు మడికొండ డీసీసీబీ ఆధ్వర్యంలో పత్రాలను శనివారం అందజేశారు. కాజీపేట మండలంలో సుమారుగా 427 మంది రైతులకు రూ.కోటి నలభై లక్షల వరకు రుణమాఫీ జరిగినట్లు బ్యాంక్ అధికారులు వెల్లడించారు. రైతులకు తిరిగి రుణాలు అందించేందుకు గ్రామాల వారీగా క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు ఏజీఎం శ్రావంతి వివరించారు. కార్యక్రమంలో కాజీపేట దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, సొసైటీ డైరెక్టర్ దువ్వ శ్రీకాంత్, బ్యాంక్ మేనేజర్ జీవన్, సూపర్‌వైజర్ రాజేష్, సొసైటీ సెక్రటరీ భూపాల్‌రెడ్డి, రైతులు భిక్షపతి, మహేష్, బత్తిని రవికుమార్, రాజేందర్, శ్రీనివాస్, నవీన పాల్గొన్నారు.